క్లుప్తంగా

దుర్గామాతకు టెస్కాబ్ వైస్ చైర్మన్ పూజలు



దుర్గామాత పూజలో కొత్తకుర్మ సత్తయ్య

తుర్కయంజాల్: వింటేజ్ హోమ్స్‌లో ఏర్పాటు చేసిన దుర్గామాతను ఆదివారం తెలంగాణ రాష్ట్ర కో ఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ వైస్ చైర్మన్, ఉమ్మడి రంగారెడ్డి జిల్లా డీసీసీబీ చైర్మన్ కొత్త కుర్మ సత్తయ్య దర్శించుకున్నారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు సింగిడి శ్రీకాంత్, ఉపాధ్యక్షుడు అశోక్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి గోవర్ధన్ రెడ్డి, సభ్యులు బిక్షం, కేశవులు, చందన కుమార్, వేముల రాజేశ్వర్ రావు, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

డ్రైవర్స్ అసోసియేషన్ ఏర్పాటు



నూతన కార్యవర్గంతో నాయకులు

కడ్తాల్: సీఐటీయూ ఆమనగల్లు ఏరియా కన్వీనర్ పెంటయ్య ఆధ్వర్యంలో ఆదివారం సీఐటీయూ కడ్తాల్ అనుబంధ డ్రైవర్ అసోసియేషన్ కార్యవర్గాన్ని ఏర్పాటు చేశారు. అధ్యక్షుడిగా మల్లేశ్, ప్రధాన కార్యదర్శిగా బండపాండు, కోశాధికారిగా శ్రీను, ఉపాధ్యక్షులుగా మూడ శ్రీశైలం, నర్సింహ, సహాయ కార్యదర్శిగా రాఘవేందర్ ఎన్నికయ్యారు. కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి ప్రకాశ్, కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు చిన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం



ప్రొసీడింగ్ కాపీని అందజేస్తున్న ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

మాడ్గుల: రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని పాల శీతలీకరణ కేంద్రం అభివృద్ధికి చైర్మన్ బొజ్జ సాయిరెడ్డి కోరిక మేరకు ఆదివారం రూ.30 లక్షల ప్రొసీడింగ్ కాపీని అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రస్తుతం పాల శీతలీకరణ కేంద్రం సామర్థ్యం 8 వేల లీటర్లు ఉందని చెప్పారు. మరో 10వేల లీటర్ల సామర్థ్యం పెంచేందుకు నిధులు మంజూరు చేసినట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో నాయకులు కొండల్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నూతన కమిటీ నియామకం



నూతన కమిటీ సభ్యులు

తలకొండపల్లి: ముదిరాజ్ సంఘం తలకొండపల్లి గ్రామ నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఆదివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మండల అధ్యక్షుడు బోళ్ల యాదయ్య, తాలూకా కార్యదర్శి అనిల్, సీనియర్ నాయకులు పాండు ప్రసాద్, రొయ్యల యాదయ్యల సమక్షంలో కమిటీని ఏకగ్రీవం చేశారు. సంఘం అధ్యక్షుడిగా బోళ్ల బాలయ్య, ఉపాధ్యక్షులుగా శ్రీరాములు, కాటికి రాములు, కోశాధికారిగా నూకం కృష్ణ, ప్రధాన కార్యదర్శిగా వెంకటేశ్, కార్యదర్శిగా సురేష్, మరో 15 మందిని కార్యవర్గ సభ్యులుగా నియమించారు.

కాటికాపరుల సంఘం మండల కమిటీ ఎన్నిక

కందుకూరు: తెలంగాణ మాల బ్యాగరి కాటికాపరుల శ్మశానవాటికల సంక్షేమ సంఘం మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆదివారం ఆ కమిటీని సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు గాదె సత్తయ్య, జిల్లా అధ్యక్షుడు మల్లేశ్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కుమార్ ఆధ్వర్యంలో కమిటీని ప్రకటించారు. ఈ సందర్భంగా మండల కమిటీ అధ్యక్షుడిగా తిరగమల్ల నర్సింహ, ఉపాధ్యక్షుడిగా వేముల మహేశ్, ప్రధాన కార్యదర్శిగా చెన్నయ్య, కోశాధికారులుగా శేఖర్, వర్రీ ప్రశాంత్, గౌరవ అధ్యక్షుడిగా లక్ష్మయ్య, పులి రాములు, కార్యదర్శులుగా పులి కరుణాకర్, సుధాకర్, చెన్నయ్య, దానయ్య, టి.వీరయ్య, సహాయ కార్యదర్శులుగా మండల రాజు, పరశురామ్, గాదె మహేందర్, గూడూరు రాములు, పరశురామ్, సభ్యులుగా చెన్నయ్య, మల్లేశ్, శ్రీకాంత్, ప్రశాంత్, రాజులను ఎన్నుకున్నామన్నారు. కార్యక్రమంలో నాయకులు తదితరులు పాల్గొన్నారు.



ఆమనగల్లు: గాయత్రీదేవి అలంకారంలో కన్యకాపరమేశ్వరి దేవి



కడ్తాల్: మైసిగండిలో భవానీ దేవి అలంకరణలో అన్నపూర్ణేశ్వరి



ఇబ్రహీంపట్నం: లలితా త్రిపురసుందరిగా రాజరాజేశ్వరి

కనులపండువగా వేడుకలు

- వివిధ రూపాల్లో అమ్మవారి దర్శనం
- ప్రత్యేక పూజలందుకుంటున్న దుర్గమ్మ
- మహిళల సామూహిక కుంకుమార్చనలు
- పరవశించిన భక్తజనం



ఆమనగల్లు: మహిళల సామూహిక కుంకుమార్చన

ఆమనగల్లు/ఇబ్రహీంపట్నం/కడ్తాల్: దేవీ శరన్నవ రాత్రి ఉత్సవాలు శాస్త్రోక్తంగా జరుగుతున్నాయి. నాలుగు రోజైన ఆదివారం ఆమనగల్లు పట్టణంలోని వాసవీ కన్యకాపరమేశ్వరి ఆలయంలో గాయత్రీదేవి అలంకారంలో కన్యకాపరమేశ్వరి, భక్తమార్కండేయస్వామి దేవాలయంలో లలితా త్రిపుర సుందరిగా రాజరాజేశ్వరిదేవి, కడ్తాల్ మైసిగండి, శివరామాలయంలో భవానిగా అన్నపూర్ణేశ్వరి, ఇబ్రహీంపట్నం ఈశ్వరాంజనేయ ఆలయంలో లలితా త్రిపురసుందరీదేవిగా రాజరాజేశ్వరి దేవి భక్తులకు దర్శనమిచ్చారు. వేడుకలను పురస్కరించుకుని ఆలయాలు భక్తులతో కిటకిటలాడుతున్నాయి. ఈ సందర్భంగా ఆమనగల్లు కన్యకాపరమేశ్వరి ఆలయంలో భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. కొర్వి అఖిల్, శృతి, ధనుంజయ, లలిత దంపతుల ఆధ్వర్యంలో హోమం నిర్వహించారు. అనంతరం అన్నదానం చేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ రామ్మోహన్, నర్సింహ, యాదయ్య, లక్ష్మీనారాయణ, నాగరాజు, కృష్ణయ్య, రాజు తదితరులు పాల్గొన్నారు.

లలితా త్రిపురసుందరిదేవిగా..

భక్తమార్కండేయస్వామి దేవాలయంలో లలితా త్రిపురసుందరిదేవి అలంకారంలో అమ్మవారు భక్తులను అనుగ్రహించారు. ఈ సందర్భంగా భక్తులు భక్తిశ్రద్ధలతో అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. సామూహిక కుంకుమార్చన నిర్వహించారు. కార్యక్రమంలో పద్మశాలి సంఘం అధ్యక్షుడు ఎంగలి బాలకృష్ణ, మున్సిపల్ వైస్ చైర్మన్ దుర్గయ్య, చేనేత సంఘం అధ్యక్షుడు శ్రీను, పద్మశాలి యువజన సంఘం అధ్యక్షుడు రవి తదితరులు పాల్గొన్నారు.

మైసిగండిలో..

కడ్తాల్ మండలం మైసిగండి గ్రామం మైసమ్మ, శివరామాలయంలో కొలువైన మాత అన్నపూర్ణేశ్వరి.. భవానిదేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా వేద పండితుల మంత్రోచ్ఛారణ మధ్య, కలశ పూజ, విశేష పూజలు, యజ్ఞం, చండి హోమం, అర్చనలు వైభవంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ ఈఓ స్నేహలత, ట్రస్టీ శిరోలీ, మాజీ సర్పంచ్‌లు తులసీరాం, ఎల్ఎన్‌రెడ్డి, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాఘవేందర్, అర్చక సిబ్బంది పాల్గొన్నారు. ఇదిలా ఉండగా.. మైసిగండి ఆలయ ప్రాంగణంలో నిర్వాహకులు జమ్మిచెట్టును నాటారు. ఇందులో మాజీ సర్పంచ్ లక్ష్మీనర్సింహ రెడ్డి, రాందాస్ నాయక్, తులసీరాం, అశోక్‌రెడ్డి, మహేశ్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



ఆమనగల్లు: అమ్మవారి సన్నిధిలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో హోమం



కడ్తాల్: శివరామాలయ ప్రాంగణంలో జమ్మి మొక్క నాటి, నీరు పోస్తున్న ఆలయ కమిటీ



ఇబ్రహీంపట్నం: ఫైర్ రైటర్స్ ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో..

దళితులకు ఇళ్లు మంజూరు చేయాలి

కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి ప్రకాష్



లింగరావుపల్లిలో జెండా ఆవిష్కరిస్తున్న నాయకులు

తలకొండపల్లి: ఇండ్లు లేని దళితులకు స్థలం ఇచ్చి, ఇళ్లు నిర్మించి ఇవ్వాలని కేవీపీఎస్ (కుల వివక్ష పోరాట సమితి సంఘం) జిల్లా కార్యదర్శి ప్రకాష్ కరత్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సంఘం ఏర్పడి 26 సంవత్సరాలు అయిన సందర్భంగా మండల పరిధి లింగరావుపల్లిలో ఆదివారం సంఘం నాయకులు జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రకాష్ మాట్లాడుతూ.. దళితుల హక్కుల కోసం అనేక పోరాటాలు చేశామని పేర్కొన్నారు. అర్హులైన వృద్ధులు, వితంతువులు, వికలాంగులకు పింఛన్, కొత్త రేషన్ కార్డులు, 300 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు చెన్నయ్య, మాజీ సర్పంచ్ ఎల్లమ్మ, తిరుపతయ్య, యాదయ్య, అంజయ్య, కుమార్, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

బీజేపీతోనే దేశాభివృద్ధి

బీజేవైఎం కల్వకుర్తి అసెంబ్లీ కన్వీనర్

తలకొండపల్లి: బీజేపీతోనే దేశాభివృద్ధి సాధ్యమని బీజేవైఎం కల్వకుర్తి అసెంబ్లీ కన్వీనర్ అనిల్ అన్నారు. మండల కేంద్రంలో ఆదివారం నిర్వహించిన సభ్యత్వ నమోదులో ఆయన ఇంటింటికి తిరిగి సభ్యత్వ నమోదు చేయించారు. అనంతరం అనిల్ మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమాభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ, పార్టీ పటిష్టతకు పాటుపడాలని కార్యకర్తలకు సూచించారు. మోదీ పరిపాలనకు ఆకర్షితులై.. పార్టీ సభ్యత్వం పొందేందుకు యువత ఉత్సాహం చూపుతుందని పేర్కొన్నారు. అమలుకు సాధ్యం కాని హామీలతో కాంగ్రెస్ రాష్ట్రంలో అధికారం చేపట్టిందని, హామీలు నెరవేర్చే వరకు ప్రజలతో కలిసి పోరాడదామన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పల్లెల్లో కాషాయం జెండా ఎగరవేసేందుకు సమష్టిగా పనిచేద్దామని పిలుపునిచ్చారు.

ఆస్ట్రేలియాలో బతుకమ్మ సంబురాలు



బతుకమ్మలతో చిన్నారులు, మహిళలు



బతుకమ్మతో శ్రీజ

ఆమనగల్లు: ఆస్ట్రేలియాలో బతుకమ్మ సంబురాలు ఘనంగా జరుపుకొన్నారు. ఆదివారం అడిలైడ్ సిటీ ఎల్డర్ పార్క్‌లో అడిలైడ్ తెలంగాణ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో రాష్ట్రానికి చెందిన మహిళలు తీరొక్కపూలతో పేర్చిన బతుకమ్మలను ఒక్కచోట చేర్చి, ఆడిపాడినట్లు ఆమనగల్లు పట్టణానికి చెందిన జూలూరు శ్రీజ తెలిపారు. అనంతరం అసోసియేషన్ ఆధ్వర్యంలో మహిళలకు బహుమతులు ప్రదానం చేసినట్లు ఆమె పేర్కొన్నారు.

విద్యార్థిని హిందూకు ప్రోత్సాహక సాయం

చేవెళ్ల: ఎంబీబీఎస్‌లో ఫ్రీ సీటు సాధించిన పారిశుద్ధ్య కార్మికుడి కూతురు హిందూను అంబేడ్కర్ సంఘం ఆధ్వర్యంలో దళిత రత్న అవార్డు గ్రహీత బురాన్ ప్రభాకర్ ఘనంగా సన్మానించిచారు. అనంతరం రూ.10 వేల ప్రోత్సాహక సాయం అందజేశారు. ఆదివారం చేవెళ్లలోని విద్యార్థిని ఇంటికి ఆమెను అభినందించి, అంబేడ్కర్ ఫొటోను బహూకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చదువుకు పేదరికం అడ్డుకాదని హిందు నిరూపించిందని పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదివి ఎంబీబీఎస్ ఫ్రీ సీటు సాధించి అందరికీ ఆదర్శంగా నిలిచిందని కొనియాడారు. ఆమెకు తమవంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందన్నారు.

యోగాతో సంపూర్ణ ఆరోగ్యం



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న చైర్మన్ భారతి, శ్రీనివాస్

మొయినాబాద్‌రూరల్: ప్రతి నిత్యం యోగ సాధన చేయడం ద్వారా సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని అజీజ్‌నగర్ యోగా సెంటర్ చైర్మన్ భారతి, డైరెక్టర్ శ్రీనివాస్ పేర్కొన్నారు. ఆదివారం అజీజ్‌నగర్ యోగా సెంటర్ ఆధ్వర్యంలో యోగాపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు బుద్ధుడి విగ్రహానికి పూలమాలలు వేసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. యోగాతో సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందన్నారు. సమాజంలో మారుతున్న కాలానికి అనుగుణంగా తీసుకునే ఆహార పదార్థాలు మందులతో పండిస్తున్నారని, దీంతో శరీరంలో అనేక రోగాలు తయారవుతున్నాయని తెలిపారు. ఇష్టం వచ్చినట్లు ఏది పడితే అది తినడంతో ఆరోగ్యం చెడిపోతుందని, పోషకాహారంతో ఆరోగ్యాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు. కార్యక్రమంలో వివిధ గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

ఆలయ నిర్మాణానికి విరాళం



విరాళం చెక్కు అందజేస్తున్న కార్పొరేటర్

మీర్‌పేట: కందుకూరు మండలం తిమ్మాపూర్ పెద్దమ్మ ఆలయ నిర్మాణానికి మీర్‌పేట కార్పొరేషన్ 36వ డివిజన్ కార్పొరేటర్ మల్లేశ్ ముదిరాజ్ ఆదివారం రూ.76వేల విరాళాన్ని ఆలయ ప్రతినిధులకు అందజేశారు.

మంత్రి పర్యటనను జయప్రదం చేయండి

పీసీసీ సభ్యుడు శ్రీనివాస్‌గౌడ్

కడ్తాల్: రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పర్యటనను జయప్రదం చేయాలని పీసీసీ సభ్యుడు అయిళ్ల శ్రీనివాస్‌గౌడ్ పిలుపునిచ్చారు. ఆదివారం మండల కేంద్రంలో పార్టీ నాయకులతో కలిసి ఆయన మాట్లాడారు. కల్వకుర్తి నియోజకవర్గంలో మంత్రి పొంగులేటి సోమవారం పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టనున్నారని పేర్కొన్నారు. అందులో భాగంగా తొలుత మధ్యాహ్నం ఒంటిగంట ప్రాంతంలో కడ్తాల్ మండల కేంద్రంలో నూతన తహసీల్దార్ కార్యాలయ భవనం ప్రారంభించనున్నారని వెల్లడించారు. అదే విధంగా గీత కార్మికులకు కాటమయ్య రక్షణ కిట్లు, కల్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. సోషల్ వెల్ఫేర్ రెసిడెన్సియల్ పాఠశాలలో అదనపు గదుల నిర్మాణానికి శంకుస్థాపన చేయనున్నారని వివరించారు. పార్టీ శ్రేణులు మంత్రి పర్యటనలో పాల్గొనాలని కోరారు. కార్యక్రమంలో డీసీసీ అధికార ప్రతినిధి శ్రీనివాస్‌రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి బీక్యానాయక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు నర్సింహ, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బీచ్యానాయక్, నాయకులు భాస్కర్‌రెడ్డి, చందోజీ, జహంగీర్‌అలీ, జహంగీర్ బాబా, మల్లేశ్‌గౌడ్, రాంచందర్, లక్ష్మయ్య, షాబుద్దీన్, రమేశ్, రాజేశ్, దయాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

ఆమనగల్లులో..

ఆమనగల్లు: కల్వకుర్తి అసెంబ్లీ నియోజకవర్గంలో సోమవారం రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి పర్యటించనున్నారని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జగన్ ఒక ప్రకటనలో తెలిపారు. తొలుత కడ్తాల్ మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన తహసీల్దార్ కార్యాలయాన్ని మంత్రి ప్రారంభిస్తారని పేర్కొన్నారు. మంత్రి పొంగులేటి పర్యటనలో నాగర్‌కర్నూల్ ఎంపీ మల్లురవి, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పాల్గొంటారని వెల్లడించారు. కావున కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని, మంత్రి పర్యటనను జయప్రదం చేయాలని కోరారు.



సమావేశంలో మాట్లాడుతున్న శ్రీనివాస్‌గౌడ్

లయన్స్‌క్లబ్ సేవలు విస్తరించాలి

లయన్ రీజియన్ చైర్మన్ శ్రీను



సమావేశంలో మాట్లాడుతున్న చైర్మన్ శ్రీను

ఆమనగల్లు: సమాజ సేవలో లయన్స్‌క్లబ్‌లు ఆదర్శంగా నిలిచాయని, రానున్న రోజుల్లో సేవలను మరింత విస్తృతం చేయాలని లయన్ రీజియన్ చైర్మన్ తెప్ప శ్రీను అన్నారు. కల్వకుర్తి పట్టణం లయన్స్‌భవన్‌లో ఆదివారం క్లబ్ రీజియన్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రీజియన్ పరిధి 11 లయన్స్‌క్లబ్‌ల ఆధ్వర్యంలో చేపట్టిన సేవా కార్యక్రమాలను ఆయా అధ్యక్షులు వివరించారు. అనంతరం రీజియన్ చైర్మన్ మాట్లాడుతూ.. క్లబ్‌లు సభ్యుల సంఖ్యను పెంచాలని చెప్పారు. ప్రస్తుతం వీల్స్ ఆన్ మీల్స్ ద్వారా నిరుపేదల ఆకలి తీరుస్తున్నామని తెలిపారు. చేస్తున్న కార్యక్రమాలతో పలువురి ప్రశంసలు అందుకున్నామని, రాబోయే రోజుల్లో లయన్స్ సేవలు మరింత విస్తృతం చేయాలని సూచించారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ జోన్ చైర్మన్ జనార్దన్‌రెడ్డి, ఆమనగల్లు అధ్యక్షుడు పసుల లక్ష్మారెడ్డి, కార్యదర్శి మహేశ్, కోశాధికారి నర్సింహ, పీఆర్ఓ పాషా, జిల్లా చైర్మన్ రమేశ్, జిల్లా కోఆర్డినేటర్ కసిరెడ్డి రాంరెడ్డి, సభ్యులు బండెల రామచంద్రారెడ్డి, వెంకట్‌రెడ్డి, సురేందర్‌రెడ్డి, నర్సింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సాయినాథ్ కాలనీ కార్యవర్గం ఎన్నిక



కాలనీ నూతన సభ్యులు

తుర్కయంజాల్: పురపాలక సంఘం పరిధి ఇంజాపూర్ 24వ వార్డు సాయినాథ్ కాలనీ నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఏక గ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షుడిగా పరమేష్ నేత, అధ్యక్షుడిగా జటావత్ నాగేందర్, కార్యదర్శిగా వంగూరి మల్లారెడ్డి, కార్యనిర్వాహక అధ్యక్షులుగా కరుణాకర్ రెడ్డి, శ్రీనివాస చారి, ఉపాధ్యక్షులుగా చక్రపాణి, బిచ్చ నాయక్, రఘువీర్ రెడ్డి, సంయుక్త కార్యదర్శులుగా రామకృష్ణ, రాకేష్ రెడ్డి, రవీందర్ రెడ్డి, సహాయ కార్యదర్శులుగా జగన్ మోహన్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, వెంకట్‌రావు, ఆర్గనైజింగ్ సెక్రటరీ నారాయణ, సనత్ రెడ్డి, మహిళా కన్వీనర్‌గా రత్నమాల, కోశాధికారిగా రుద్ర సాంబయ్య, సాంస్కృతిక కార్యదర్శిగా బ్రహ్మ ప్రసాద్, ఎగ్జిక్యూటివ్ సభ్యులుగా రవి శంకర్, విశ్వనాథ్, దామోదర్ రెడ్డి, కృష్ణారెడ్డి, శ్రీను నాయక్, ముఖ్య సలహాదారులుగా రవి నాయక్, పుల్లయ్య యాదవ్, రాజవర్ధన్ రెడ్డి, బీరప్ప, కిషన్ నాయక్‌లను నియమించారు.

భవిష్యత్‌లో అందరికీ డిజిటల్ కార్డులు

మాజీ ఎమ్మెల్యే కేఎల్లార్

తుక్కుగూడ: రాష్ట్ర ప్రభుత్వం భవిష్యత్‌లో అందించే ఏ సంక్షేమ పథకమైనా వన్ స్టేట్–వన్ కార్డు ద్వారా అందించడానికి సన్నాహాలు చేస్తుందని మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం నియోజకవర్గ ఇన్‌చార్జి కేఎల్లార్ అన్నారు. ఆదివారం మున్సిపాలిటీ కేంద్రంలోని పార్టీ క్యాంపు కార్యాలయంలో ఆయన మాట్లాడారు. డిజిటల్ కార్డులను అందించడానికి రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వం 119 నియోజకవర్గాల్లో 238 గ్రామాలకు ఎంపిక చేసి, ఇంటింటా డిజిటల్ సర్వే నిర్వహిస్తోందన్నారు. మన నియోజకవర్గంలోని మహేశ్వరం మండలం పెద్దమ్మ తండాను పైలట్ ప్రాజెక్టుగా చేపట్టామన్నారు. ఈ గ్రామంలో ఇంటింటా డిజిటల్ సర్వే సోమవారంతో ముగియనుందన్నారు. తర్వాత రాష్ట్రవ్యాప్తంగా అమలు చేసి రేషన్, ఆరోగ్య సేవలు, రైతుబంధు, పింఛన్లు, తదితర సంక్షేమ పథకాలను అందజేస్తాందన్నారు. ఈ సర్వేకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కేఎల్ఆర్ కోరారు.

బొడ్రాయి ప్రథమ వార్షికోత్సవం



బొడ్రాయికి అభిషేకం చేస్తున్న తండా వాసులు

కడ్తాల్: మండల పరిధి కానుగుబావితండాలో బొడ్రాయి ప్రథమ వార్షికోత్సవం ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గిరిజనులు బోనాలతో ఊరేగింపుగా వెళ్లి.. బొడ్రాయికి అభిషేకం, ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బీక్యానాయక్, మాజీ ఉప సర్పంచ్ శారద, నాయకులు పాండునాయక్, నర్సింగ్, శ్రీను, లక్ష్మణ్, రాజు, వినోద్, జాన్య, దేవుల, శంకర్, నాగార్జున, శ్రీను, కిషన్, రాజు, సేవ్యా, వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.



బోనాలతో ఊరేగింపుగా బొడ్రాయి వద్దకు వెళ్తున్న గిరిజనులు